

# శివోహం.. శివోహం..

## నేడు ఉమ్మడి వ్యాప్తంగా శివరాత్రి వేడుకలు

- ఉత్సవాలకు సిద్దమైన శివక్షేత్రాలు
- ప్రారంభమైన కూడలి జాతర
- పూజలు చేసిన ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్

6లో....






(ఖమ్మంప్రతినిధి,కూసుమంచి, ఖమ్మంరూరల్-విజయంన్యూస్)

ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా శివరాత్రి పర్వదినం సందర్భంగా శివక్షేత్రాల్లో వేడుకలు ప్రారంభమైయ్యాయి. శివమ్..శివమ్.. శివోహం.. అంటూ భక్తలు శివనామస్మరణ చేస్తున్నారు.. శివాలయాలను దర్శించుకుంటున్నారు. ఇప్పటికే వేలాధి మంది శివరాత్రి వేడుకల్లో పాల్గొంటున్న భక్తులు శివపార్వతులకు ప్రత్యేక పూజలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సుమారు 50కి పైగా శివక్షేత్రాలు ఉండగా ప్రతి దేవాలయంలో శివరాత్రి వేడుకలను భక్తులు, ఆలయ ఉత్సవ కమిటీలు, ప్రభుత్వం అమోదించిన పాలకమండలి సభ్యులు ఘనంగా జరుపుకునేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రతి శివాలయంలో భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకుంటున్నారు.

### తీర్థాలలో ఘనంగా

ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద జాతర ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాల జాతర. మూడు వేర్లు కలియక ప్రాంతమైన కూడలి సంగమం వద్ద స్వయంబుగా ఉన్న శ్రీ సంగమేశ్వరస్వామి దేవాలయంలో శివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతాయి. ప్రతి ఏడాది లక్షలాధి మంది జనం వచ్చి సంగమేశ్వరదేవాలయంలోని శివపార్వతులను దర్శనం చేసుకుంటారు. ఖమ్మం జిల్లాతో పాటు మహబూబాబాద్ జిల్లా, సూర్యపేట జిల్లా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని క్రిష్ణా జిల్లాకు చెందిన లక్షలాధి మంది భక్తులు కూడలికి వచ్చి సంగమేశ్వరస్వామిని దర్శించుకుంటారు. ముఖ్యంగా మూడు రోజుల పాటు సాగే ఈ జాతర వేడుకలకు పోలీసులు, అర్చకులు, దేవదాయశాఖాధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కల్గకుండా ట్రాఫిక్ ఏసీపీ రామోజీ రమేష్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ ఏసీపీ బస్వారెడ్డి పర్యవేక్షణలో ఏర్పాట్లు చేస్తున్నారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాలను ఏర్పాటు చేశారు. ఎక్కడ ట్రాఫిక్ కాకుండా చర్యలు తీసుకుంటు న్నారు. అలాగే అర్చకులు, దేవాలయ పాలకసభ్యులు ఆలయం సమీపంలో భారీగా ఏర్పాట్లు చేశారు. తాగునీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకున్నారు.

https://vijayamdaily.com
విజయం
అక్షర సమరానికి నాంది..
పేజీలు : 08
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శనివారం / ఫిబ్రవరి 18 / 2023
https://vijayamdaily.com





# హ్యాపీ బర్త్ డే సార్..!

## అంగరంగ వైభవంగా సీఎం కేసీఆర్ బర్త్ డే వేడుకలు

## ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ఘనంగా వేడుకలు



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

తెలంగాణ ఉద్యమ రథసారది, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టిన రోజు వేడుకలను ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. తెలంగాణ ముఖ్యమంత్రిగా 9ఏళ్లు పూర్తి చేసుకున్న సీఎం కేసీఆర్ 69వ పుట్టిన రోజు వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ 9ఏళ్లలో ఆయన చేసిన ప్రజా సంక్షేమాభివద్ధి పథకాలు, గడిచిన 14ఏళ్ల పాటు సీఎం కేసీఆర్ చేసిన తెలంగాణ ఉద్యమ పోరాట కార్యక్రమాలను గుర్తు చేసుకుంటూ వాటి చిహ్నాలను ఏర్పాటు చేసి పుట్టిన రోజు వేడుకలను జరుపుకున్నారు. 2లో..





# పల్లెపల్లెకు షర్మిళ

## ఈనెల 20 నుంచి 'పాలేరు'లో వైఎస్ షర్మిళ పాదయాత్ర

## పాదయాత్ర ద్వారా నియోజకవర్గంలోని అన్ని గ్రామాల్లో పర్యటన

## మార్చి5న కూసుమంచిలో ప్రజాప్రస్థానం ముగింపు సభ

## 4111 మైలు రాయి వద్ద పాదయాత్ర ముగించనున్న వైఎస్ షర్మిల

(కూసుమంచి-విజయం న్యూస్)

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిళ అతి త్వరలో పాలేరు నియోజకవర్గంలో పాదయాత్ర చేపట్టనున్నారు.. ఇప్పటి వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రజాప్రస్థానం పేరుతో పాదయాత్ర చేపడుతున్న వైఎస్ షర్మిళ మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలో కొనసాగుతుండగా, ఈనెల 20న ఆమె పాలేరు నియోజకవర్గంలోకి పాదయాత్ర ద్వారా రానున్నారు. పాలేరు నియోజకవర్గంలోని తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తాండా వద్ద వైఎస్ షర్మిళ ప్రజాప్రస్థానం పాదయాత్ర అడుగుపెట్టనుంది. 2లో..




## కేసీఆర్ జననం

# తెలంగాణకు వరం

- ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలను సాకారం చేసిన ఉద్యమ యోధుడు కేసీఆర్ 3లో..
- మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో ఘనంగా జన్మదిన వేడుకలు

# పల్లాకు చప్రాసిగిరి చేసినందుకే ఎమ్మెల్సీ

- ఎమ్మెల్సీ తాతామధుపై తుళ్లూరి బ్రహ్మయ్య విమర్శలు
- పొంగులేటి పై విమర్శ.. సూర్యుడిపై ఉమ్మేసినట్లే
- పిల్లికి బిక్షం పెట్టని తాతామధు.. శీనన్న గురించి మాట్లాడటం హాస్యాస్పదం
- జిల్లా అధ్యక్షుడి స్వంత ఊళ్లో వార్డు మెంబర్ కూడా గెలవలే
- హుజురాబాద్, మునుగోడులో ధన రాజకీయాలు చేసిందెవ్వరు..?
- పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన విలేఖరుల సమావేశంలో వక్తలు



3లో..

# హ్యాపీ బర్త్‌డే సార్

**మొదటి పేజి తరువాయి....**



గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు వాడవాడన వేడుకలను ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర పార్టీ వర్కింగ్ ప్రెసిండెంట్ మంత్రి కేటీఆర్ పిలుపు నివ్వగా, ఆ పిలుపు మేరకు ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా వాడవాడకు సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను జరుపుకున్నారు. కేక్ కటింగ్స్, రోగులకు పండ్లు పంపిణి, అనాధశ్రమంలో పాలు పండ్లు పంపిణి, దుస్తులు పంపిణి, అన్నదాన కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు. ఖమ్మం నగరంలో మేయర్ పూనకొల్లు నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, సుడా చైర్మన్ బచ్చు విజయ్ కుమార్, పాలేరునియోజకవర్గంలో ఎమ్మెల్సీ తాతామధుసూదన్, ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, వైరాలో ఎమ్మెల్యే రాములు నాయక్, సత్తుపల్లిలో ఎమ్మెల్యే సండ్ర వెంకటవీరయ్య, మధిరలో జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, కొత్తగూడెంలో ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు,ఇల్లందులో ఎమ్మెల్యే హరిప్రియనాయక్, మణుగూరు,కొత్తగూడెంలో ప్రభుత్వ విఫ్ రేగా కాంతారావు ఘనంగా వేడుకలను నిర్వహించారు.

**దార్శనికుడు కేసీఆర్ : మంత్రి పువ్వాడ**

కలలు అందరూ కంటారు. కానీ వాటిని కొందరే నిజం చేసుకోగలరు. కోట్ల మంది తెలంగాణ ప్రజల ఆకాంక్ష ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం కోసం కలగని, 14 ఏళ్ల పాటు ఉద్యమించి రాష్ట్రాన్ని సాధించిన ముఖ్యమంత్రి కేసీఆర్ 9 ఏళ్ల పాలనతో తెలంగాణ అభివృద్ధిని దేశానికి ఆదర్శంగా నిలిపారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ పేర్కొన్నారు. నేడు ముఖ్యమంత్రి కేసీఅర్ పుట్టినరోజు సందర్భంగా వారికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల తరుపున పుట్టినరోజు శు భాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ అభివృద్దే లక్ష్యంగా ప్రత్యేక తెలంగాణ ఉద్యమాన్ని భుజాలకు ఎత్తుకుని ఒక్క అడుగు.. ఒక్క అడుగు అంటూ ప్రయాణం ప్రారంభించి అకుంఠిత దీక్షతో, చావు నోట్లో తలకాయ పెట్టి తెలంగాణ ను సాధించి.. రాష్ట్ర ప్రజలకు తనదైన పాలనలో అభివృద్ధి, సంక్షేమాన్ని సమానంగా పంచుతూ నేడు రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన మహా నాయకుడు కేసీఅర్ గారు అని కొనియాడారు. రాష్ట్రం సాధించిన తరువాత విద్య, వైద్యం, విద్యుత్, ఉపాధి, వ్యవసాయ రంగాలలో అనతికాలంలోనే ఊహించని చారిత్రక మార్పులను సాధించారన్నారు. కేసీఆర్ సంకల్పం, చిత్తశు ద్ధి మూలంగానే ఇది సాధ్యమయిందన్నారు. నాడు తెలంగాణ కోసం ఉద్యమించిన కేసీఆర్ నేడు బీఅర్ఎస్ ద్వారా దేశం మీద దృష్టి సారించారని, తెలంగాణ తరహా అభివృద్ధి, మార్పును దేశం ఆహ్వానిస్తున్నదన్నారు. ఖచ్చితంగా కేసీఆర్ ను దేశ ప్రజలు ఆదరిస్తారని విశ్వసిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ రాష్ట్రాన్ని సాధించి, ఎంతో అభివృద్ధి చేయడంతో పాటు అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. తన పాలనతో దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని కొనియాడారు. తెలంగాణ తరహాలో దేశాభివృద్ధి కేసీఆర్‌తోనే సాధ్యమన్నారు. సీఎం కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, దేశ సర్వతోముఖాభివృద్ధికి మరింత కృషి చేసేలా దేవుడు శక్తి ప్రసాదించాలని, ప్రజల ఆకాంక్షలకు పెద్ద పీట వేసే ముఖ్యమంత్రి కేసీఆర్ కి మరో సారి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ ప్రజల అభిమానం, ఆశీస్సులతో వారు మరెన్నో ఇలాంటి జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు..



## ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**అశ్వాపురం ఫిబ్రవరి 17 (విజయం న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు %ు% ప్రభుత్వ విప్ %ు% పినపక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలం మొండికుంట గ్రామంలో గౌరవ స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావు ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు ఉద్యమ వీరుడు, అభివృద్ధి ప్రదాత కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా, స్థానిక అభిమానులు బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. కార్యక్రమంలో అశ్వాపురం మండల పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి మర్రి మల్లారెడ్డి, జాలే రామకృష్ణ రెడ్డి, పాటి ప్రకాష్ రెడ్డి, ఉప సర్పంచ్ మెడవరపు సుదీర్, నెల్లిపాక సొసైటీ డైరెక్టర్ కాసరబాధ సందీప్, రామగిరి భాస్కర్, శివారపు డాక్టర్ బాబు,ఎర్రము కృష్ణ, ఎండి జావీద్,సెలవుల శివ,పగడాల వెంకటరెడ్డి, వెంగళ బిక్షం రెడ్డి,తూము కళాధర్, మోసం వెంకటరెడ్డి, పసుల లింగయ్య,కోడి మధు దారపు శీను, సోమ అంజిరెడ్డి,కాసరబాధ సంతోష్ ,కాసరబాధ సతీష్, మంగళగిరి రామకృష్ణ, దాసరి దాసు, మందా హుస్సేన్, ఈసంపల్లి పున్నారావు, తదితరు నాయకులు అభిమానులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాద బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం



**అశ్వాపురం, ఫిబ్రవరి 16, (విజయం న్యూస్)**

మండలంలోని జగ్గారం గ్రామానికి చెందిన కాదురు నాగరాజు (20) అనే యువకుడు గత కొన్ని రోజుల క్రితం రామచంద్రపురం గ్రామం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడి బాధపడుతుండగా విషయం తెలుసుకొని శుక్రవారం వారి స్వగృహంనకు మండల బిఆర్ఎస్ నాయకులు వెళ్లి నాగరాజు కుటుంబానికి రూ 5,000 ఆర్థిక సహాయం అందించి, కుటుంబ సభ్యులను పరామర్శించి, స్థానిక శాసనసభ్యులు రేగా కాంతారావుకి విషయం తెలియజేసి, ప్రభుత్వ నుంచి తగిన సహాయాన్ని అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కోడి అమరేందర్ యాదవ్, జడ్పిటిసి సూదిరెడ్డి సులక్షణ, వైస్ ఎంపీపీ కంచుగట్ల వీరభద్రం, మాజీ ఎంపీపీ కొల్లు మల్లారెడ్డి, మండల మహిళా అధ్యక్షురాలు తోకల లత, నియోజకవర్గ ఎస్సీ సెల్ అధ్యక్షులు వెన్న అశోక్ కుమార్, మండల రైతు సమన్వయ అధ్యక్షులు గజ్జల లక్ష్మారెడ్డి, జగ్గారం సర్పంచ్ సున్నం రాంబాబు, ఉప సర్పంచ్ ఆవుల వెంకన్న, మండల బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కందుల కృష్ణార్జున రావు,చిలక వెంకటరమయ్య, సూదిరెడ్డి గోపిరెడ్డి, సుంచు రామ్మూర్తి, నియోజకవర్గ యువజన విభాగం ఉప అధ్యక్షులు లంకెల రమేష్,మండల యువజన విభాగం అధ్యక్షులు గద్దల రామకృష్ణ, మండల ప్రచార కార్యదర్శి గడకారి రామకృష్ణ, జూపల్లి, కిరణ్ మడిపల్లి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లెపల్లెకు 'షర్మిళ'

**మొదటి పేజి తరువాయి....**

ఈ పాదయాత్ర 14 రోజుల పాటు నియోజక వర్గంలో కొనసాగనున్నట్లు షర్మిళ వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర్ రెడ్డి తెలిపారు. 2021 అక్టోబర్ 20 న ప్రారంభం అయిన ప్రజా ప్రస్థానం పాదయాత్ర ఏడాదిన్నర పాటు ప్రజా సమస్యలు తెలుసుకుంటూ తెలంగాణ అంతటా సాగింది. అనంతరం ఆమె పోటీ చేస్తానన్న పాలేరు నియోజకవర్గంలో పాదయాత్ర కొనసాగనుంది.

**అన్ని గ్రామాల్లో పాదయాత్ర చేయనున్న షర్మిళ**

ఇప్పటికే మహాప్రజాప్రస్థానం పేరుతో రాష్ట్ర వ్యాప్తంగా పాదయాత్ర చేస్తున్న వైఎస్ షర్మిళ, ఈనెల 20 నుంచి ఆమె పోటీ చేస్తానన్న పాలేరు నియోజకవర్గంలో నిర్వహించేందుకు షెడ్యూల్ ను విడుదల చేశారు. ఈనెల 20న తిరుమలాయపాలెం మండలంలోని ఇస్లావత్ తండా వద్ద నియోజకవర్గంలోని ప్రవేశించనున్న ఈ పాదయాత్ర సుమారు 14 రోజుల పాటు నియోజకవర్గంలో కొనసాగనుంది. మార్చి 5న కూసుమంచి మండల కేంద్రంలో ముగింపు సభ జరగనుంది. ఈ సభకు షర్మిళ తల్లి విజయమ్మ, రాష్ట్ర ముఖ్యమైన నాయకులు హాజరుకానున్నారు. అయితే ఈ ముగింపుసభ రోజున జిల్లా వ్యాప్తంగా భారీగా చేరికలు ఉంటాయని అంచనా వేస్తున్నారు. అయితే పాలేరు నియోజకవర్గంలో జరిగే పాదయాత్రకు చాలా మార్పులు చేశారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామ పంచాయతీలో పాదయాత్ర చేయాలని, అక్కడ నేరుగా ప్రజలను కలిసి సమస్యలను అడిగి తెలుసుకోవాలని షర్మిళ భావిస్తున్నట్లు తెలుస్తోంది. అందులో భాగంగానే కొంత స్వల్ప తేడాలు చేసి పూర్తి స్థాయి షెడ్యూల్ ను విడుదల చేశారు. పల్లెపల్లెకు ఆమె పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్లి ప్రజా సమస్యలను అడిగి తెలుసుకోనున్నారు.

**షెడ్యూల్ ఇలా**



పాలేరు నియోజకవర్గంలో వైఎస్ షర్మిళ పాదయాత్ర షెడ్యూల్ ను అధికారికంగా విడుదల చేశారు. ఈనెల 20 తిరుమలాయపాలెం మండలంలోని ఇస్లావత్ తండాలో డోర్నకల్ నియోజకవర్గం నుంచి ముగించుకుని పాలేరు నియోజకవర్గంలోని అడుగిడనున్న వైఎస్ షర్మిళ పాదయాత్ర, సుబ్లేడు గ్రామం వద్దకు చేరుకుని అక్కడ బస చేయనున్నారు. అనంతరం 21న మేడేపల్లి, కుక్కల తండా, మేకల తండా, కొత్తతండా, చంద్రుతండా, మర్రితండా, చింతలతండా, లకావత్ తండా, పాతర్లపాడు, జల్లేపల్లి, హైదరసాయిపేట వరకు కొనసాగి అక్కడే బస చేయనున్నారు. అనంతరం 22న అజ్మీరతండా, తిప్పారెడ్డిగూడెం, కేశ్వాపురం, తెట్టెలపాడు స్టేజీ, పిండిప్రోలు, పాపాయిగూడెం, తెట్టెలపాడు, గోపాలపురం, ఎర్రగడ్డ వద్ద నైట్ హాల్ట్ చేసుకోగా ఇంతటితో తిరుమలాయపాలెం మండలం ముగిస్తుంది. ఆ తరువాత 23న ఖమ్మం రూరల్ మండలంలోని కొండాపురం, సీతారామాపురం, చింతపల్లిపాత ఊరు, చింతపల్లి, అరేకోడు, కాచిరాజుగూడెం, కస్నాతండాలో రాత్రి బస చేయగా, 24న తనగంపాడుస్టేజీ, కొత్తూరు, మంగళగూడెం, మద్దివారిగూడెం, దేశ్యతండా, తీర్థాల, కామంచికల్, ముత్యాలగూడెం గ్రామాల్లో పాదయాత్ర కొనసాగనుంది. అక్కడ బస చేయనున్న ఆమె 25న రామన్నపేట, దనువాయిగూడెం, మేకల సంగయ్య నగర్, సత్యనారాయణపురం, నాయడుపేట, జలగం నగర్, పెద్దతండా, వరంగల్ క్రాస్ రోడ్డుకు చేరుకుని అక్కడ బస చేయనున్నారు. 26న గుర్రాలపాడు, మద్దులపల్లి, పొన్నెకల్లు, తల్లంపాడు, అనంతరం కూసుమంచి మండలంలోని గోపాలరావుపేట, జీళ్ళచెరువు, ఆగ్రహారం, నేలపట్ల లో బస, 27న కోక్యతండా, గట్టుసింగారం, జుజ్జులరావుపేట, మల్లాయగూడెం, రాజుతండా క్రాస్, తుమ్మలతండా, గోరిలపాడుతండా, భగవాన్ తండాలో బస చేస్తారు. అనంతరం హిరామాన్ తండా స్టేజీ పెరికసింగారం క్రాస్, మల్లేపల్లి అనంతరం నేలకొండపల్లి మండలంలోని రాజేశ్వరపురం, అమ్మగూడెం, కోరుట్లగూడెం, అనంతనగరం, వెంకట్ రెడ్డికాలనీ, నేలకొండపల్లి, బౌద్దస్థూపం వద్ద రాత్రి బస, మార్చి 1న అన్నసాగరం, సదాశివపురం, పాతకొత్తూరు, నాచేపల్లి, మంగాపురం చిన్నతండాకు చేరుకున్న అనంతరం బస చేయనున్నారు. మార్చి 2న రాయగూడెం, అప్పలనర్సింహాపురం క్రాస్, కొంగర క్రాస్, బుద్దారం, చెరువుమాదారం అక్కడ బస, 3న బైరావనపల్లి, పెందుర్తి నగర్, కోదాడ-ఖమ్మం క్రాస్ రోడ్డ్, బోదులబండా, మంద్రాజుపల్లి, కొత్తూరు, చెన్నారంలో బస చేయనున్నారు. ఈనెల 4న కూసుమంచి మండలంలోని జక్కేపల్లి కాలనీ, జక్కేపల్లి, పెరికసింగారం, రాజుపేట, ఈశ్వరమాదారం, మంగళితండా, బికారితండా, నాయకన్ గూడెం శివారులో బస చేయనున్నారు. అనంతరం 5న నాయకన్ గూడెం, పాలేరు, కూసుమంచిలో పర్యటించి, అక్కడ జరిగే ముగింపు కార్యక్రమంలో ఆమె పాల్గొననున్నారు.

# పల్లాకు చప్రాసిగిరి చేసినందుకే ఎమ్మెల్సీ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

పల్లా రాజేశ్వర రెడ్డి కి చప్రాసిగిరి చేసినందుకు తాతా మధుకు ఎమ్మెల్సీ,జిల్లా అధ్యక్షపదవి వచ్చాయని, అలాంటి చప్రాసిగిరి చేసి పదవి పొందిన వారు ప్రజా నాయకుడైనా పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి పై విమ్మర్శలు చేయడం హాస్యాస్పదంగా ఉందని పొంగులేటి వర్గీయులు డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య ఆరోపించారు. శుక్రవారం ఖమ్మం నగరంలోని పొంగులేటి శ్రీనివాసరెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పొంగులేటి అనుచరులు డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మద్దినేని బేబి స్వర్ణకుమారి, విజయభాయి, వైరా మున్సిపల్ ఛైర్మన్ సూతకాని జైపాల్ మాట్లాడుతూ పిల్లికి బిక్షం పెట్టని వాడు కూడా ఈ రోజు శీనన్న గురించి మాట్లాడుతున్నాడని... శీనన్నను విమర్శించడం అంటే సూర్యుని మీద ఉమ్మి వేసినట్టేనని పేర్కొన్నారు. గత వారం పది రోజులుగా బీఆర్ఎస్ నేతలు మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, తాతా మధు, రాములు నాయక్ సహా పలువురు నాయకులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిపై అసత్యప్రచారాలు చేస్తూ అభూత కల్పనలతో ఆరోపణలు చేస్తున్నారని, వాటిని పొంగులేటి వర్గీయులు తీవ్రంగా వ్యతిరేకిస్తున్నమని, ఖండిస్తున్నమని అన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లాలో నాటి టీఆర్ఎస్ నేటి బీఆర్ఎస్ ఉనికిని కాపాడుకోవడానికి మీ నాయకుడు కేసీఆరే పొంగులేటి శ్రీనివాసరెడ్డి ని పార్టీలోకి ఆహ్వానించిన సంగతి మీకు తెలియదా అని ప్రశ్నించారు. పొంగులేటికి 3వేల కోట్ల రూపాయాలను కట్టబెట్టారని చెబుతున్న మీరు అందులో వెయ్యి కోట్లు తగ్గించి 2వేల కోట్ల రూపాయాలను కట్టబెట్టినా శీనన్న ప్రస్తుతం తనకున్న మొత్తం ఆస్తులను వదులుకోవడానికి సిద్ధంగా ఉన్నాడని తెలిపారు. ప్రజారాజ్యంలో టిక్కెట్టు కోసం ప్రయత్నించి టిక్కెట్టు రాని పక్షంలో అమెరికా పారిపోయి కేసుల్లో ఇరుకున్న తాతా మధు అక్కడి నుంచి తిరిగి ఖమ్మం వచ్చి ఏ విధంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శిగా, ఎమ్మెల్సీగా, అధ్యక్షుడిగా ఎదిగిన తీరు ఈ జిల్లా ప్రజలకు తెలియదా అని ప్రశ్నించారు. ఏడాది కాలంగా పార్టీ జిల్లా అధ్యక్షుడిగా కొనసాగుతున్న తాతా మధుకు అస్సలు పార్టీ బైలాస్ ఉన్నాయా లేదా అనే విషయం పైనా కనీస అవగాహనా ఉందా అని నేతలు దుయ్యబట్టారు. జిల్లా అధ్యక్షుడు అని మీరు చెప్పుకుంటున్నారు, అసలు మీ పార్టీ లో అధ్యక్షుడు తప్ప ఎవరైనా ఉన్నారా.. కమిటీలు ఏర్పాటు చేశారా..అని ప్రశ్నించారు.మీరు ప్రజా సేవ ఎక్కడ చేశారని నిలదీశారు. బతుకు తెరువు కోసం అమెరికా పోయిన తాతా మధు, ప్రజా రాజ్యం పార్టీ లో పోటీ చేయాలని చూశారని, .. అప్పుడు కుదరక మళ్ళీ అమెరికా పోయారని అన్నారు. పల్లా రాజేశ్వర రెడ్డి కి చప్రాసి గిరి ఫలితమే మీకు ఎమ్మెల్సీ పదవి వచ్చిందని ఆరోపించారు.మా నాయకుణ్ణి ఏక వచనం తో సంబోధించడం పద్ధతి కాదని, ఆ స్థాయి మీకు లేదన్నారు. హుజురాబాద్, మునుగోడులో ధన రాజకీయాలు చేసింది మీ నాయకుడు కేసీఆర్ కదా అని విమర్శించారు. నాడు సోనియా గాంధీని దేవతగా కీర్తించి, నేడు దయ్యంగా ద్వేషిస్తున్న మీ నాయకుడు కేసీఆర్కు చిత్తశుద్ధి ఉన్నట్లేనా అని మీడియా ముఖంగా మిమ్మల్ని అడుగుతున్నాం. వైరా ఆత్మీయ సమ్మేళనం సందర్భంగా లక్షలాది ప్రజల పక్షాన శీనన్న మాట్లాడిన ప్రతి మాటలో వాస్తవాలు ఉన్నాయని తెలిపారు. వాటిని జీర్ణించుకోలేని మీరు నేడు అవాకులు చవాకులు పేల్చుతున్నారని విమర్శించారు. జిల్లా, రాష్ట్ర ప్రజలు కాదు రాబోయే రోజుల్లో దేశ ప్రజలు గర్వించే స్థాయికి శీనన్న ఎదగనున్నాడని అలాంటి నాయకులపై విమర్శలు తగవని తెలిపారు. 2014, 2018 ఎన్నికల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో బీఆర్ఎస్కు ఒక్కటంటే ఒక్క సీటును మాత్రమే కట్టబెట్టారని ఈసారి వచ్చే 2023 ఎన్నికల్లో ఆ ఒకటి కూడా బీఆర్ఎస్ కు దక్కదని ఈ సందర్భంగా వక్తలు పేర్కొన్నారు. బహిరంగ చర్చకు రావాలని పిలుస్తున్న తాతా మధు ఆహ్వానాన్ని మేము సాదరంగా స్వీకరిస్తున్నామని తేదీ, వేదిక, సమయం మీరు చెప్పినా సరే... మమ్మల్ని చెప్పమన్నా సరేనని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ అయి సొంత గ్రామములో టిఆర్ఎస్ పార్టీ గెలిపించుకోలేకపోయారని దుయ్యబట్టారు. ప్రగతి భవన్ కి కెసిఆర్ కు పల్లా రాజేశ్వర్ రెడ్డి కి చేసిన చప్రస్ గిరి వల్ల మీరు గెలిచారని, శ్రీనివాస రెడ్డి పాత్ర లేదు నా గెలుపు లో అని ఏ ఒక్కరిని అన్నా చెప్పమనండి దేనికైనా సిద్ధమని అన్నారు. నిరుద్యోగ భృతి మొదలుకొని, ధరణి సమస్యలు, రైతు సమస్యలు, ఇంకా అనేక రకాలైన ప్రజా సమస్యలపై చర్చించడానికి మేము సిద్ధంగా నే ఉన్నామని మీరు సిద్ధమేనా అని సవాల్ విసిరారు. రాబోయే రోజుల్లో ఉమ్మడి ఖమ్మజిల్లాలో శీనన్న ప్రభంజనం ఖాయమని ఈ సందర్భంగా ఉద్ఘాటించారు. ఈ సమావేశంలో కొణిజర్ల ఎంపీపీ గోసు మధు, కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, సురేష్, తిరుమలరావు, జారె ఆదినారాయణ, రాయల పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ జననం తెలంగాణకు వరం

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)




ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన ఉద్యమ యోధుడు, అభివృద్ధి, సంక్షేమం లో తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపిన పరిపాలనా దక్షకుడు ముఖ్యమంత్రి కేసీఆర్ ని మేయర్ నీరజ, డిసిసిబి, డీసీఎంఎస్ చైర్మన్లు నాగభూషణం, శేషగిరిరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ శ్వేతా,పార్టీ నగర అధ్యక్షులు నాగరాజు,మంత్రి పీఏ రవికిరణ్, మండల పార్టీ అధ్యక్షులు వీరు నాయక్, మైనారిటీ జిల్లా అధ్యక్షుడు తాజుద్దీన్ పేర్కొన్నారు. శుక్రవారం నాడు వీడీవోస్ కాలనీలో మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ కేసీఆర్ జననం తెలం గాణకు వరమని కొనియాడారు. ఆరు దశాబ్దాల తెలంగాణ ప్రజల కలలను ఉద్యమ నేతగా తన ప్రాణాలని పణంగా పెట్టి సాకారం చేసిన యోధుడు కేసీఆర్ అని తెలిపారు.రాష్ట్ర ఏర్పాటు తర్వాత అన్ని వర్గాలకు పెద్దపీట వేశారని ముఖ్యంగా అభివృద్ధి, సంక్షేమం లో దేశానికే ఆదర్శ ంగా తన పరిపాలన తో తెలంగాణ రాష్ట్రాన్ని నిలిపారని వారు పేర్కొన్నారు.తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ ఆలోచనలతో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు దేశంలోని ఇతర రాష్ట్రా ల ముఖ్యమంత్రులు ఆదర్శంగా తీసుకుని అమలు చేస్తున్నారని..కేసీఆర్ పరిపాలన దక్షతకు ఇది నిదర్శనమని స్పష్టం చేశారు.. ప్రస్తుతం దేశానికి కేసీఆర్ నాయకత్వం కావాలని రాష్ట్రాల పై కేంద్రంలో అధికారం లో ఉన్న బీజేపీ సర్కారు చూపుతున్న వివక్ష ను వారి వైపల్యాలను కేసీఆర్ ప్రశ్నిస్తున్నారని తెలిపారు బీజేపీ పై కేసీఆర్ గారు చేస్తున్న పోరాటానికి పలు రాష్ట్రాల నాయకులు ,పలువురు ముఖ్యమంత్రులు మద్దతు తెలుపుతున్నా రని పేర్కొన్నారు.అనంతరం కేక్ కట్ చేసి, బాణస ంచా కాల్చారు.ఈ కార్యక్రమంలో పార్టీ టౌన్ యూ త్ అధ్యక్షులు దేవభక్తిని కిషోర్,మహిళ విభాగం నగర అధ్యక్షులు శోభ రాణి,ఎస్సీ సెల్ అధ్యక్షులు భాస్కర్, ఎస్టీ సెల్ అధ్యక్షులు సురేష్, బీసీ సెల్ అధ్యక్షులు సుగుణరావు, మైనారిటీ సెల్ అధ్యక్షులు శంషుద్దీన్ ప్రజాప్రతినిధులు, పాల్గొన్నారు.



## పాలేరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో

సంక్షేమ సారథి, అభివృద్ధి ప్రదాత మన ప్రియతమ ముఖ్యమంత్రి అని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి కొనియాడారు. శుక్రవారం పాలేరు ఎమ్మెల్యే క్యాంఫ్ కార్యాలయంలో ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా ఘనంగా వేడుకలను నిర్వహించారు. బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులతో కలసి ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో పాలేరు కందాళ ఉపేందర్ రెడ్డి కేక్ కట్ చేసి సీఎం కేసీఆర్ కి జన్మదిన శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, కల్లూరిగూడెం సోసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, రైతు బంధు మండల అధ్యక్షుడు బానోతు రాంకుమార్, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీఫ్ పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకు లు తదితరులు హాజరైయ్యారు.

# డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు

## హాజరైన ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు



తల్లాడ ఫిబ్రవరి 17 (విజయం న్యూస్):

తల్లాడ మండలంలోని అన్నారుగూడెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో డీసీసీబీ బ్యాంక్, నాబార్డ్ ఆధ్వర్యంలో శుక్రవారం డిజిటల్ లావాదేవీలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా బుర్రకథ రూపంలో బ్యాంకు లావాదేవీలు, ఏటీఎం కార్డు, ఫోన్ పే, గూగుల్ పే, తదితర వాటిపై విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఇన్చార్జి హెచ్ ఎం. మాదినేని నర్సింహారావు హాజరై మాట్లాడుతూ మారుతున్న టెక్నాలజీకి అనుగుణంగా విద్యార్థులు డిజిటల్ లావాదేవీలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నాబార్డు కౌన్సిలర్ మురళీ మోహన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# షర్మిళ పాదయాత్రను జయప్రదం చేయండి



## ఈనెల 20 తిరుమలాయపాలెంలోకి ప్రవేశించనున్న పాదయాత్ర

## విలేకర్ల సమావేశంలో అభిమానులకు పిలుపునిచ్చిన రవీందర్ రెడ్డి

(కూసుమంచి-విజయంన్యూస్)

వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ పాదయాత్ర ఫిబ్రవరి 20 న పాలేరు నియోజకవర్గం తిరుమలయపాలెం మండలం ఇస్లావత్ తండా గ్రామంలో అడుగుపెట్టబోతుందని, వైఎస్ఆర్టీపీ అభిమానులు, కార్యకర్తలు, నాయకులు భారీ సంఖ్యలో వచ్చి ప్రజాప్రస్థాన పాదయాత్రను జయప్రదం చేయాలని వైఎస్ షర్మిళ వ్యక్తిగత అనుచరుడు నంద్యాల రవీందర్ రెడ్డి తెలిపారు. అదేవిధంగా పాలేరు నియోజకవర్గంలో 14 రోజుల పర్యటన జరగబోతుందని, 70 గ్రామ పంచాయతీలను కలుపుకుని మార్చి 5వ తారీఖున కూసుమంచి మండల పరిధిలో మార్చి 5వ తారీఖున భారీ బహిరంగ సభను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సభకు వైఎస్ విజయమ్మ హాజరు కాబోతున్నారని, కూసుమంచి మండల పరిధిలో 4000 కిలోమీటర్లు ముగుస్తుందని తెలిపారు. కాబట్టి అక్కడ ఒక ఫైలాను ఏర్పాటు చేయబోతున్నారని, రాబోయే రోజుల్లో పాల్గొని నియోజకవర్గం ఒక ఆదర్శవంతమైన నియోజకవర్గ కేంద్రంగా తీర్చిదిద్దుతామని షర్మిలమ్మ ఇప్పటికే మాట ఇచ్చారని తెలిపారు. పాలేరు ప్రజలకు ఏ కష్టమొచ్చిన ఆ కష్టంలో భాగస్వాములు అవుతానని అదేవిధంగా మళ్ళీ రాష్ట్రంలో రాజన్న రాజ్యం తీసుకురావడం కొరకు కృషి చేయడం కోసం ఈ యొక్క ప్రజాప్రస్థానం పాదయాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి మండల అధ్యక్షులు వైవిడి రెడ్డి, యువజన విభాగం అధ్యక్షులు కిషోర్ నాయక్, ఎస్టీ విభాగం అధ్యక్షులు నగేష్ నాయక్, ఉపేందర్, సుధాకర్, గంగారెడ్డి, రమేష్, ప్రసాద్, కోటి తదితరులు పాల్గొన్నారు

# “ఘనంగా కెసిఆర్ జన్మదిన వేడుకలు”




**తల్లాడ ఫిబ్రవరి 17 (విజయం న్యూస్):**

తెలంగాణ ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ పార్టీ తల్లాడ మండల అధ్యక్షులు రెడ్డెం వీర మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వీర మోహన్ రెడ్డి, ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు కేక్ కట్ చేసి మిఠాయిలు పంచిపెట్టారు. అనంతరం వారు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలను అందిస్తున్నారని, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండి మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు దుగ్గి దేవర వెంకటలాల్, ధూపాటి భద్రరాజు, గరిడేపల్లి వెంకటేశ్వరరావు, పెరిక నాగేశ్వరరావు, దగ్గుల శ్రీనివాసరెడ్డి, ఉప సర్పంచ్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ దగ్గుల రాజశేఖర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



**ఏన్కూర్, ఫిబ్రవరి 17 (విజయం న్యూస్)**

ఏన్కూర్‌లో శుక్రవారం మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత ద్విచక్ర వాహనాల ర్యాలీ జరిపారు. బాణసంచా కాల్చి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. పి హెచ్ సి లో మొక్కలు నాటి రోగులకు పండ్లు, రొట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు సురేష్ నాయక్, రైతుబంధు మండల కన్వీనర్ మేడ ధర్మారావు, ఎఎంసి మాజీ చైర్మన్ లాలూ నాయక్, మైసారావు, శ్రీను, సాంబయ్య, వెంకటప్పయ్య, శివ, బాలాజీ, శ్రీకాంత్, ప్రసాద్, గణేష్, బాజీ, కిషన్ నాయక్, సైదులు, ఈశ్వర్, వినోద్, చందులాల్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.



**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండల కేంద్రంలో బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం మండల అధ్యక్షుడు భాష బోయిన వీరన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించినారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన కందాల విజయమ్మ కేకు కట్ చేసి కేసీఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు అనంతరం బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలతో  టపాసులు కలుస్తూ కార్యకర్తలు అందరూ ఆయన కలకాలం ఆరోగ్యంగా ఉండాలని దీవెనలు అందించారు ఈ కార్యక్రమంలో పలు గ్రామాల సర్పంచ్,ఎంపీటీసీలు, మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులు చావ వేణుగోపాలకృష్ణ, లచ్చిరెడ్డి, బండ్ల సురేష్, అంబేద్కర్, రవి, వెంకటేశ్వర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



**కారేపల్లి ఫిబ్రవరి17 (విజయం న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు సందర్భంగా శుక్రవారం కారేపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో వైరా శాసనసభ్యులు లావుడ్యా రాములు నాయక్ ఆదేశానుసారం కారేపల్లి పెట్రోల్ బంకు నుండి బస్టాండ్ సెంటర్ వరకు 1000 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం కారేపల్లి బస్టాండ్ సెంటర్ నందు అభిమానులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు అందరూ కేక్ కట్ చేసి, కనివిని ఎరుగని రీతిలో కేసీఆర్ జన్మదిన వేడుకను గులాబీ దండు ఘనంగా అట్టహాసంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర ప్రజల దశాబ్దాల చిరకాల కోరిక అయిన ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించిన కేసీఆర్ అని,  సీఎం కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని ఇదే తరహాలో దేశంలోని అన్ని రాష్ట్రాలు అభివృద్ధి పథంలో నడవాలంటే సీఎం కేసీఆర్ సారథ్యంలోని బీఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, మండల నాయకులు ముత్యాల సత్యనారాయణ, అజ్మీర వీరన్న, అడపా పుల్లారావు, ఎంపీటీసీలు బాణోత్ రమేష్, భూక్య సోని జంలా, సర్పంచ్ బానోత్ కుమార్, గుగులోత్ సక్కు, కెలోత్ స్వప్న, కురసం సత్యనారాయణ, సొసైటీ డైరెక్టర్లు అడ్డగోడ ఐలయ్య, మర్సకట్ల రోశయ్య, దేగల ఉపేందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడోత్ నరేష్, మండల మహిళ నాయకురాలు బాణోత్ పద్మావతి, పప్పుల నిర్మల,  మండల సోషల్ మీడియా కన్వీనర్ రాంకిషోర్ నాయక్, మండల యూత్, బిసి సెల్ నాయకులు ఎర్రబెల్లి రఘు, పిల్లి వెంకటేశ్వర్లు, ఎస్సి సెల్ అధ్యక్షుడు బిందె రమేష్, యూత్ ప్రధాన కార్యదర్శి బానోత్ కోటి, యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హారు, మండల మైనారిటీ నాయకులు షేక్ గౌస్ పాషా, షేక్ షఫీ, యూత్ ఉపాధ్యక్షుడు గుగులోత్ హారు, నాయకులు బాణోత్ వీరన్న చక్రం, జర్పుల ధోని, బాణోత్ భాస్కర్ నాయక్, అదేర్ల రామారావు, గుగులోత్ సురేష్, ఎర్రబెల్లి శ్రీను కార్యాలయం ఇంచార్జ్ తొగరు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి పువ్వాడని కలిసిన టిఎస్ఆర్టీసీ ఎండీ

### సంస్థ అభ్యన్నతికై కృషి చేస్తున్నందుకు ప్రత్యేక కృతజ్ఞతలు

### మంత్రి  నివాసంలో అధికారులతో కాసేపు భేటీ



(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)

2023-24 బడ్జెట్లో టి.ఎస్.ఆర్టీసీకి రూ.1500 కోట్లు కేటాయించిన సందర్భంగా సంస్థ వైస్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ వి.సి.సజ్జనర్ ఐ.పి.ఎస్ రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.శుక్రవారం ఉదయం మంత్రి నివాసంలో ఎండీ, పువ్వాడను మర్యాదపూర్వకంగా కలిశారు.ప్రభుత్వ సహకారంతో సంస్థ అభ్యన్నతి దిశగా పయనిస్తోందని చెబుతూ సంస్థ చేపడుతున్న వ్యూహాత్మక చర్యలను ఎండీ వివరించారు. సంస్థ పురోభివృద్ధి కోసం బడ్జెట్లో రూ.1500 కోట్లు కేటాయించడం జరిగిందని మంత్రి తెలిపారు.ప్రయాణీకుల సౌకర్యార్థం కొత్త బస్సులను కూడా అందుబాటులోకి తీసుకొస్తున్న విషయంపై కాసేపు చర్చించారు. నూతన రవాణా సేవలు ఎలా అందుతున్నాయని మంత్రి అధికా రులను అడిగి తెలుసుకున్నారు. ఇతర రాష్ట్రాల్లో రోడ్డు రవాణా సంస్థల పరిస్థితి అంత బాగా లేవని, తెలంగాణ రాష్ట్రంలో టి.ఎస్.ఆర్టీసీ ప్రభుత్వం పూర్తి సహకారాన్ని అందిస్తున్న విషయాన్ని మంత్రి  గుర్తు చేశారు. కరోనా విపత్కర పరిస్థితులను సైతం తట్టుకుని సంస్థ నిలబడగలిగిందని, ఇందులో సిబ్బంది, అధికారుల కృషి లేకపోలేదంటూ ప్రశంసించారు. టి.ఎస్.ఆర్టీసీకి దేశంలోనే ఓ ప్రత్యేక స్థానం ఉందని, ప్రజా రవాణా వ్యవస్థపై తమ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని తెలిపారు. ప్రయాణీకుల రవాణా అవసరాలను గుర్తించి సేవలను అందించాలని మంత్రి అధికారులకు ఈ సందర్భంగా సూచించారు. మంత్రిని కలిసిన వారిలో ఎండీతో పాటు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ (ఆపరేషన్స్), సంస్థ కార్యదర్శి మునిశేఖర్, చీఫ్ పర్సనల్ మేనేజర్ కృష్ణకాంత్, చీఫ్ మేనేజర్ (ఫేనాన్స్) విజయ పుష్ప, తదితరులు కృతజ్ఞతలు తెలిపారు.

## కేసీఆర్ జన్మదినాన్ని రైతు దినోత్సవంగా ప్రకటించాలి

### - రైతు బంధు జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు

**ఖమ్మం, ఫిబ్రవరి 17 (విజయం న్యూస్):**

ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మ దినాన్ని రైతు దినోత్సవంగా ప్రకటించాలని రైతు బంధు. ఖమ్మం జిల్లా కన్వీనర్ నల్లమల వెంకటేశ్వరరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం ఖమ్మం ఎంపీ క్యాంప్ కార్యాలయంలో సీఎం కేసీఆర్ జన్మ దినోత్సవ వేడుకలు అత్యంత ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి,కేసీఆర్‌కు జన్మ దిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా నల్లమల మాట్లాడుతూ ఇప్పటికే మాజీ ప్రధాని చరణ్ సింగ్ జన్మ దినాన్ని జాతీయ రైతు దినోత్సవంగా జరుపు తున్నారని, మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి  జన్మ దినాన్ని కూడా రైతు దినోత్సవంగా ఏపీ ప్రభుత్వం ప్రకటించిందని గుర్తు చేశారు. దేశంలోనే రైతు బాంధవునిగా పేరుగాంచిన సీఎం కేసీఆర్ జన్మ దినాన్ని కూడా



సత్వరమే రైతు దినోత్సవంగా తెలంగాణ ప్రభుత్వం ప్రకటించాలని నల్లమల కోరారు. రైతు పక్షపాతి అయిన కేసీఆర్ రైతుల అభ్యున్నతి కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని, రైతు బంధు, రైతు బీమా, 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా వంటి సంక్షేమ పథకాలతో రైతులకు మరింత చేరువయ్యారని పేర్కొన్నారు. అబ్ కీ బార్ కిసాన్ సర్కార్ నినాదంతో రైతును రాజు చేయాలనే మహా సంకల్పంతో బీఆర్ఎస్ ను  స్థాపించారని అన్నారు. మిషన్ భగీరథ ద్వారా గంగానది గమనాన్ని మార్చిన అపర భగీరథుడు కేసీఆర్ అని కొనియాడారు. అద్భుతమైన పాలన సంస్కరణలతో తెలంగాణాను అభివృద్ధి చేసి, దేశానికే దిక్సూచిగా చేశారని అన్నారు. తెలంగాణ నీటిపారుదల రంగం దేశానికి రోల్ మోడల్ గా నిలిచిందన్నారు. కేసీఆర్ వల్ల నేడు తెలంగాణ దేశానికి అన్నపూర్ణగా మారిందన్నారు. సాగునీటి పథకాలు, ప్రాజెక్టులతో తెలంగాణ సస్యశ్యామలం అయిందన్నారు. మూడేండ్లలోనే కాళేశ్వరాన్ని నిర్మించి, లక్షలాది ఎకరాలకు సాగునీటిని అందిస్తున్నారని అన్నారు. కేంద్రంలో రైతు రాజ్యం తీసుకొచ్చేందుకు కేసీఆర్ చేస్తున్న అలుపెరగని పోరాటానికి మనమంతా మద్దతుగా నిలవాలని నల్లమల పిలుపునిచ్చారు. ఆయన సారథ్యంలో నవ భారత నిర్మాణానికి కంకణ బద్దులం అవుదామని నల్లమల అన్నారు. కార్యక్రమంలో ఎంపీ క్యాంప్ కార్యాలయం ఇన్చార్జి కనకమేడల సత్యనారాయణ, టెలికాం సలహా మండలి సభ్యులు చిత్తారు సింహాద్రి యాదవ్, నాయకులు తన్నీరు రవి, గొడ్డేటి మాధవరావు, నామ సేవా సమితి నాయకులు పాల్వంచ రాజేశ్, చీకటి రాంబాబు, రేగళ్ల కృష్ణ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 20న కలెక్టరేట్ వద్ద డ్వాక్రా మహిళల ధర్నా



## "బందెల లలిత పిలుపు"

**ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 17 (విజయం న్యూస్)**

రాష్ట్ర ప్రభుత్వం డ్వాక్రా మహిళలకు తక్షణమే వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని, బకాయిలను చెల్లించాలని ప్రగతిశీల మహిళా సంఘం పాలేరు డివిజన్ సహాయ కార్యదర్శి బందెల లలిత డిమాండ్ చేశారు శుక్రవారం ఎం వెంకటాయపాలెం లో గంగవరపు శ్రీనివాసరావు స్మారక భవనంలో సంఘం మండల అధ్యక్షురాలుకొట్టె సత్యావతి అధ్యక్షతన రూరల్ మండల కమిటీ సమావేశం జరిగింది ఈ సందర్భంగా, లలిత హాజరై మాట్లాడుతూ అభయ హస్తం పథకం అమలు చేయాలని లేదా తొమ్మిది శాతం వడ్డీ కలిపి చెల్లిస్తామని హామీని అమలు చేయాలని, 57 సంవత్సరాలు ఉన్న వారికి ఆసరా పెన్షన్ మంజూరు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. డ్వాక్రా మహిళలకు రివాల్వింగ్ ఇవ్వాలని 20 లక్షలు వడ్డీ లేని రుణాలు ఇవ్వాలని ఆమె డిమాండ్ చేశారు చనిపోయిన సభ్యురాలి బకాయిలను రద్దు చేయాలని, సి ఎస్ టి మహిళకిచ్చే రాయితీ అమలు చేయాలని ఆమె డిమాండ్ చేశారు. ఆన్ ఆద్మీ, నేషనల్ రూరల్ లైవ్ హుడ్ మిషన్,జీవనజ్యోతి ఇన్సూరెన్స్ తదితర చేయాలని డిమాండ్ చేశారు. ప్రాసెసింగ్ కింద డబ్బు మినాయించుకునే పద్ధతిని ఉపసంహరించుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. 20 లక్షల లోన్ పొందిన మధ్యతరగతి బ్యాంకులో రెండు లక్షలు జమ చేయించుకునే పద్ధతిని ప్రభుత్వ రద్దు చేయాలని, శ్రీనిధి బ్యాంకులను మండలాల పరిధిలో ఏర్పాటు చేయాలని, డ్వాక్రా మహిళలకు ఉపాధి శిక్షణ ఇచ్చి ఉపాధిని కల్పించాలని ఆమె డిమాండ్ చేశారు. వి వి ఏ అతను నెలకు 10,000 రూపాయలు ఇవ్వాలి ఐకెపి సిబ్బందికి ఇచ్చే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఐకెపి సిబ్బందికిచ్చే వేతనాలు కనుమ తప్పకుండా చెల్లించాలని మకాయల వసూలు చేసిన సిబ్బందికి వన్ పర్సెంట్ ఇచ్చే పద్ధతిని తిరిగి పునరుద్ధరించాలని ఆమె డిమాండ్ చేశారు.జిల్లా నాయకురాలు గుడుచుట్టు వసుమతి, సుగుణక్కతోట సరోజిని, స్వప్న, మమత తదితరులు పాల్గొన్నారు

# వికలాంగుల సంక్షమమే ప్రభుత్వ లక్ష్యం

## 94మందికి ట్రైసైకిల్స్ పంపిణి చేసిన ఎమ్మెల్యే కందాళ, ఎమ్మెల్సీ తాతామధు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

వికలాంగుల సంక్షమమే ప్రభుత్వ లక్ష్యమని, వికలాంగుల కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అందించిన ఘనత సీఎం కేసీఆర్ దేనని ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్ తెలిపారు. శుక్రవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు పుట్టినరోజు సందర్భంగా కూసుమంచి మండల కేంద్రం లోని రైతువేదికలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ దివ్యా%శీ%గుల సహకార సంస్థ %ఠ% దివ్యా%శీ%గుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పాలేరు నియోజకవర్గంలోని 94 మంది దివ్యా%శీ%గులకు ట్రై సైకిల్స్ పంపిణీ చేసిన పాలేరు శాసనసభ్యులు



కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాత మధుసూధన్ పంపిణి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో కూడా వికలాంగలకు, పింఛన్ దారులకు ఎక్కడ పింఛన్ పైసలు ఆపకుండా లబ్దిదారులకు అందజేసిన గొప్ప దార్మికుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో ముందుండి నడిపిస్తున్న సీఎం కేసీఆర్ బంగారు తెలంగాణ వైపుగా రాష్ట్రాన్ని తీసుకెళ్తున్నారని అన్నారు. వికలాంగులకు, ప్రజలందరికి అండగా ఉంటామని, ఎవరికి ఏ సమస్య వచ్చిన నిమిషాల్లో స్పందిస్తామని, ఆ సమస్యను పరిష్కరిస్తామని హామినిచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎంపీపీ బానోతు శ్రీనివాస్ నాయక్, కల్లూరిగూడెం సోసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, డీసీసీబీ డైరెక్టర్ శేఖర్, రైతు బంధు మండల అధ్యక్షుడు బానోతు రాంకుమార్, మండల పార్టీ అధ్యక్ష,కార్యదర్శులు వేముల వీరయ్య, ఆసీప్ పాషా, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు తదితరులు హాజరైయ్యారు.

# ధ్వజస్తంభం పున:ప్రతిష్టకు "రెండు లక్షల రూపాయల" విరాళం

**తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 17 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండలం సుబ్లేడు గ్రామంలోని శివాలయం ధ్వజస్తంభం పునః ప్రతిష్ట కొరకు ఆలయ అభివృద్ధి కమిటీ నిర్వాహకులకు పాలేరు శాసనసభ్యులు కందాల ఉపేందర్ రెడ్డి, సతీమణి విజయమ్మ 2 లక్షల రూపాయలు విరాళంగా అందించినారు అనంతరం రోడ్డు ప్రమాదంలో గాయపడిన పాల్వాయి నరేష్ కి ఆర్థిక సహాయం అందించారు ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు భాష పోయిన వీరన్న, స్టాలిన్,ఏలువారిగూడెం సర్పంచ్ దేవేందర్ రెడ్డి, లచ్చిరెడ్డి, బండ్ల సురేష్, ఎస్ఎంసి చైర్మన్ కామల్ల వీరయ్య, పోలేపొంగు,రామచంద్రు, వశపంగు మల్లయ్య, బండారు ఉపేందర్, భూక్య వీరన్న, మోటమర్రి లింగయ్య, దామల్ల నాగరాజు నిర్వాహక కమిటీ చైర్మన్ సోమయ్య,హరినాథ్, వీరేశలింగం, రమేష్, సోమన్న కమిటీ సభ్యులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# విద్యార్థులే... భావి భారత నిర్మాతలు

**ఏన్కూరు, ఫిబ్రవరి 17 (విజయం న్యూస్)**

విద్యార్థులే భావి భారత నిర్మాతలని తహసిల్దార్ ఖాసీం, ఎండిఓ అశోక్ అన్నారు. శుక్రవారం ఏన్కూరులోని కస్తూరిబా బాలికల విద్యాలయంలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదలతో చదివి మంచి ఫలితాలు సాధించి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని కోరారు. నేటి విద్యార్థులే రేపటి భావి భారత పౌరులని అన్నారు. అనంతరం వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ప్రతిభ చూపిన బాలికలకు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ జయరాజు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ ఉషారాణి ఉపాధ్యాయినులు విద్యార్థులు పాల్గొన్నారు.





# ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందాలి

## సర్పంచ్ శీలం కోటారెడ్డి

**తల్లాడ ఫిబ్రవరి 17 (విజయం న్యూస్):**

ఖమ్మం జిల్లా తల్లాడ మండలం రామనుజవరం గ్రామంలో గ్రామ సర్వసభ్య సమావేశం కార్యదర్శి కటికి శ్రీనివాస రావు అధ్యక్షతన వార్షిక ప్రణాళికను నిర్వహించారు. ఈ సందర్భంగా 2023ు24 ఆర్థిక సంవత్సరానికి గాను గ్రామంలో చేపట్టబోయే పలు అభివృద్ధి పనులకు ప్రణాళికలను చేపట్టి, తీర్మానాలను చేశారు. ముందుగా సర్పంచ్ శీలం కోటారెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరికి అందాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కటికి శ్రీనివాస్ రావు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాళ్లూరి వెంకటప్పయ్య ఉపాధ్యాయులు శర్మ, అంగనవాడి ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పొంగులేటి పర్యటన



**(ఖమ్మం / కొత్తగూడెం-విజయం న్యూస్):**

ఖమ్మం మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శుక్రవారం పర్యటించారు. పర్యటనలో భాగంగా పినపాక



నియోజకవర్గంలోని బూర్గంపాడు, అశ్వాపురం మండలాల్లో, ఇల్లందు నియోజకవర్గంలోని కామేపల్లి మండలం, వైరా నియోజకవర్గంలోని కమ్మవారి కళ్యాణమండపం, సత్తుపల్లి నియోజకవర్గంలోని కల్లూరు మండలం, అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలాల్లోని పలు గ్రామాలను సందర్శించారు. పర్యటనలో భాగంగా ఆయా గ్రామాల్లో జరిగిన పలు శుభకార్యక్రమాల్లో పాల్గొన్నారు. పలు బాధిత కుటుంబాలను ఓదార్చి ఆర్థికసాయాలను అందజేశారు. అదేవిధంగా పలు దేవాలయలను సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.



## ప్రభుత్వ విద్యాసంస్థలలో చదివిన విద్యార్థులు జీవితంలో కష్ట సుఖాలను ఎదుర్కోగలరు

### ఎస్ ఐ సురేష్

**అశ్వాపురం, ఫిబ్రవరి 17,(విజయం న్యూస్)**

మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ ఎన్ సత్య ప్రకాష్ అధ్యక్షతన శుక్రవారం జరిగిన టాలెంట్ టెస్ట్ బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమంలో ఎస్ ఐ సురేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. పరీక్షకు హాజరైన విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఎస్ ఐ సురేష్ మాట్లాడుతూ ప్రభుత్వ విద్య సంస్థలలో విద్యను అభ్యసిస్తున్న ప్రతీ ఒక్కరూ పేద, మధ్య తరగతి విద్యార్థిని విద్యార్థులే అని, పేదరికాన్ని ఈ రోజు అనుభవిస్తున్న మీరు రాబోయే మీ జీవితాన్ని పేదవారిగానే కొనసాగించకుండా, మంచిగా చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. ప్రతీ ఒక్కరు యుక్త వయసులో హార్మోన్ల ప్రభావంతో కలిగే ఆలోచనల కారణంగా ఎవరు కూడా ఉద్రేకానికి గురి కాకూడదు అని అన్నారు.రాబోయే పోటీ ప్రపంచంలో ప్రతీ ఒక్కరూ విద్యార్థి దశ నుంచే భారీ లక్ష్యాలను ఏర్పరుచుకొని,లక్ష్యం కోసం సాధన చేయాలి అని అన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణత కాగానే సరైన కళాశాలను ఎంచుకోవడంఎంతో ఆవశ్యకం అని అన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ సత్య ప్రకాష్ ఆద్వర్యంలో కళాశాలలో కంప్యూటర్ విద్య, ఎన్ సిసి, అనాథ విద్యార్థినీ విద్యార్థులకు కళాశాల తరపున ఆర్థిక సహాయం, ఆట స్థలం, స్పోకెన్ ఇంగ్లీష్, ప్రాక్టికల్ లాబొరేటరీస్ ఉన్నాయని అన్నారు. అనంతరం టాలెంట్ టెస్ట్ లో విజేతలకు బహుమతుల ప్రధానోత్సవం చేశారు. అనంతరం ఎస్ ఐ సురేష్ ను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో అశ్వాపురం, గొంది గూడెం, మిట్టగూడెం, మల్లెల మడుగు, నెల్లిపాక, సీతారాంపురం ఉన్నత పాఠశాలల హెడ్ మాస్టర్, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, ఎర్రమ్మ, ఎస్ రమేష్, చిట్టిబాబు, రామ రాజు, కోటేశ్వరరావు , కళాశాల అధ్యాపకులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన అటవీ సంరక్షణ నియమాలను వ్యతిరేకిస్తూ జరిగే మహా ధర్నాను జయప్రదం చేయాలి

**అశ్వాపురం, ఫిబ్రవరి 16,(విజయం న్యూస్)**

పార్లమెంట్ సమావేశాలలో నూతన అటవీ సంరక్షణ నియమాల 2022 ను రద్దు చేయాలని కోరుతూ అఖిల భారత రైతు కూలి సంఘం ఏఐకేఎంఎస్ ఈనెల 20న చలో హైదరాబాద్ లో జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ శుక్రవారం మండలంలోని గొందిగూడెం, కొత్తూరు గ్రామాలలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐకేఎంఎస్ జిల్లా కోశాధికారి జక్కుల రాంబాబు మాట్లాడుతూ నూతన ఆర్థిక సంరక్షణ నియమాల వలన ఆదివాసీలను అడవిలోంచి వెళ్ళగొట్టాలని ఆలోచన తప్ప వేరే ఏమీ లేదని ఆయన అన్నారు . అసెంబ్లీ సమావేశాల లో 11,50,000మందికి మాత్రమే పట్టాలిస్తానని చెప్పిన కేసీఆర్ అనేక ఆంక్షలు విధిస్తూ, అడివిలోకి వెళ్తే కేసులు పెడతామని అడవిపై ఆదివాసులకు హక్కు లేదని చెప్పడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. నీటిలో చాప ఎట్లా ఉంటుందో అడవిలో ఆదివాసులు కూడా అంతే ఉంటారని ఆదివాసీలు అంటేనే అడవి అన్న సంగతి కేసీఆర్ మరిచిపోతే ఎలా అని ఆయన ప్రశ్నించారు? ఆదివాసుల చేతిలో ఉన్న భూములను హరితహారం పేరుతో ప్రకృతి వనం పేరుతో ఆక్రమణ చేసు కొని ఆదివాసులలో తిరుగుబాటు వస్తుందని గ్రహించి పోడు భూములకు పట్టాలు ఇస్తామని చెప్పి సర్వేలు చేపించి, ఆ సర్వేలలో కూడా ఉద్యోగస్తులు ఉన్నారని, గిరిజనేతర్లు ఉన్నారని గిరిజనులకు కూడా అనేక ఆంక్షలు విధించి, సర్వే పేరుతో అనేక దరఖాస్తులను తిరస్కరించారని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో బండ్ల వెంకటేశ్వర్లు,పావురాల లాలయ్య, నాగయ్య, జీవన్, ఐఎఫ్టియు ఏరియా కమిటీ అధ్యక్షులు మలికంటి రాము, బాలయ్య, గోపాల్ పాల్గొన్నారు.

# శివోహం..శివోహం

## తీర్థాల్లో ప్రారంభమైన ఉత్సవాలు

తీర్థాలలో మూడు రోజుల పాటు ఉత్సవాలు జరుగుతున్న సందర్భంగా శుక్రవారం జాతర ఏర్పాట్లను పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ తాతామధుసూదన్, ఎంపీపీ బెల్లం ఉమా శివరాత్రి ఉత్సవాలను ప్రారంభించారు. ముందుగా దేవాలయం వద్దకు వచ్చిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అర్చకులు, దేవదాయశాఖాధికారులు, పార్టీ నాయకులు ఘనంగా



స్వాగతం పలికారు. అర్చకులు పూర్ణకుంబంతో స్వాగతం పలికారు. నేరుగా దేవాలయంలోకి వెళ్లి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఎక్కడ కూడా ప్రజలకు ఇబ్బందులు కల్గకుండా చర్యలు తీసుకోవాలని, ట్రాఫిక్ సమస్య లేకుండా ఆవుట్, ఇన్ సౌకర్యు ఏర్పాటు చేయాలని సూచించారు. అలాగే ఎండ తీవ్రత అధికంగా ఉన్న నేపథ్యంలో తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని, అలాగే టెంట్లు ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రజలేవ్వరు ఇబ్బందులు పడకుండా మైకుల ద్వారా అవగాహన కల్పించాలని, అందరికి దర్శనం అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే చోరీలు జరిగే అవకాశం ఉందని, పోలీసులు భక్తులను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచాలని సూచించారు.

### కూసుమంచి శివాలయంలో ఏర్పాట్లు పూర్తి

11వ శతాబ్ధం కల్గిన పురాతన దేవాలయం శ్రీ గణపేశ్వరాలయంలో శివరాత్రి ఉత్సవాలకు అంతా సిద్ధమైయ్యాయి. అర్చకులు, పాలక సభ్యులు, సర్పంచ్, ఎంపీటీసీల ఆధ్వర్యంలో శివాలయం వద్ద భారీగా ఏర్పాట్లు చేశారు. శివాలయంకు పూజల కోసం 1లక్షకుపైగా జనం తరలివచ్చే అవకాశం ఉన్న నేపథ్యంలో అందరికి దర్శనం అవకాశం కల్పించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. ఇప్పటికే టెంట్లు, బారికేటింగ్ ఏర్పాటు చేసిన భక్తులు, పాలక సభ్యులు ప్రత్యేకంగా టెంట్లు వేసి ఏర్పాట్లు పూర్తి చేశారు. తెల్లవారుజామన 1గంట నుంచే ప్రత్యేక పూజా కార్యక్రమాలు, అభిషేకాలు జరగున్నట్లు అర్చకులు చెబుతున్నారు. ఇక కూసుమంచి సర్కిల్ పోలీసులు ఆధ్వర్యంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చర్యలు



తీసుకుంటున్నరు. ఈ ఏడాది భక్తులు పెరిగే అవకాశం ఉందని పోలీసులు, అధికారులు భావిస్తున్నారు.ఆలయంకు వచ్చిన ప్రతి భక్తుడికి దర్శనం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఈవో శ్రీకాంత్ తెలిపారు.

### ప్రజలకు నామ మహాశివరాత్రి శుభాకాంక్షలు

బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు మహా శివరాత్రి పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలంతా పండుగను ఆనందంతో జరుపుకుంటూ ఆ పరమేశ్వరుని అనుగ్రహం, కరుణాకటాక్షాలు పొందాలన్నారు. ఆ మహాశివుని దయ, చల్లని చూపు ప్రజలందరిపైనా ఎల్లవేళలా ఉండాలని, సుఖ శాంతులు, భోగభాగ్యాలతో విలసిల్లాలని ఆకాంక్షించారు. ప్రజలకు ఆ మహాశివుని ఆశీస్సులు మెండుగా కలగాలని నామ పేర్కొన్నారు. అందరికీ శుభం కలగాలని, పరమశివుని ఆశీర్వాదాలు దక్కాలని కోరుకున్నారు. శివపార్వతుల వివాహాన్ని కన్నుల పండుగగా తిలకించి, ఆ దేవ దేవుని కృపకు పాత్రులు కావాలని పేర్కొన్నారు. భక్తులకు ముక్తిని ప్రసాదించే దివ్య శివ క్షేత్రాలన్నీ భక్తుల పాలిట భూకైలానులుగా రంగు రంగుల విద్యుత్ కాంతులతో విరజిల్లుతుండడం ఆనందంగా ఉందన్నారు.శివక్షేత్రాలన్నీ ప్రత్యేక పూజలు, అలంకరణలు, శివనామస్మరణతో మార్మోగుతున్నాయన్నారు. హిందువులు అత్యంత ముఖ్యమైన పండుగల్లో మహాశివరాత్రి కీలకమైందన్నారు. భారత దేశంలోనే కాకుండా ప్రపంచ వ్యాప్తంగా ఎంతో ఉత్సాహంతో ఈ పండుగను జరుపుకుంటారని అన్నారు. ఉపవాసం, జాగారం గొప్ప ప్రాముఖ్యతను కలిగి ఉంటాయన్నారు. శివ నామ స్మరణతో ఆర్థికంగా అభివృద్ధి జరగడంతో



పాటు అనేక దోషాలు తొలగిపోయి, మోక్షం లభిస్తుందని నామ పేర్కొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**ముందుగా విధివిధానాలను వెల్లడించాలి**

**జర్నలిస్టులను గందరగోళం పరిచే చర్యలు విడనాడాలి..**

**పారదర్శకంగా స్థలాల కేటాయింపు జరగాలి..**

**జర్నలిస్టులకు మద్దతుగా నిలుస్తున్న సిపిఐ(ఎం)**

**విలేకరుల సమావేశంలో పార్టీ ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు**

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ముఖ్యమంత్రి కె. చంద్రశేఖరరావు హామీ మేరకు ఖమ్మం జిల్లా జర్నలిస్టులందరికీ ఏకకాలంలో ఇళ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. బ్యూరోలు, స్టాఫర్లు, రిపోర్టర్లు, డెస్క్, వీడియో, చిన్నపత్రికలు, స్వతంత్ర జర్నలిస్టులనే తేడా లేకుండా...గ్రామీణ, మున్సిపల్, నగర ప్రాంత వారనే వ్యత్యాసం లేకుండా వర్కింగ్ జర్నలిస్టుల ందరికీ ఏకకాలంలో ఇళ్ల స్థలాలు, పట్టాలతో పాటు ఇంటి నిర్మాణానికి తలా రూ.5 లక్షల చొప్పున ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియ పారదర్శకంగా కొనసాగాలన్నారు. స్థానిక సుందరయ్య భవనంలో శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నున్నా మాట్లాడారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాలు, ఇతరత్ర సమస్యలపై తమ పార్టీ నిరంతరం పోరాడుతోందన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం సైతం ముఖ్యమంత్రిని కలిసి జర్నలిస్టుల కు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని పలుమార్లు కోరినట్లు తెలిపారు. నగర జర్నలిస్టుల కోసం ఐదు ఎకరాల ఎన్నెస్పీ స్థలం కేటాయిస్తూ గురువారం జీవో వెలువడిందని, నగరంలో 300కు పైగా ఉన్న వర్కింగ్ జర్నలిస్టులకు ఈ స్థలం మూలకు సరిపోతుందని ప్రశ్నించారు. ప్రభుత్వం చెప్పిన ప్రకారం ఒక్కొక్కరికీ 200 గజాలు ఇవ్వాలని కోరారు. వీటన్నింటి కంటే ముందు ఇళ్ల స్థలాల పంపిణీకి సంబంధించిన విధివిధానాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. ఇళ్లస్థలాల పట్టాల విషయంలో కొనసాగుతున్న ప్రక్రియ పలు అనుమానాలకు తావిస్తోందన్నారు. జర్నలిస్టులు గందరగోళం, అపోహలకు లోనవుతున్నారని తెలిపారు. నగరంలోని కొందరు జర్నలిస్టుల వివరాలను రెవెన్యూ అధికారులు సేకరించటం, మరికొందర్ని విస్మరించటంతో మిగిలిన వారి పరిస్థితి ఏమిటో అర్థంకావట్లేదన్నారు. జర్నలిస్టుల కోటాలో స్థలం ఇస్తున్నట్లు జీవో వెలువడగా బీపీఎల్ (దారిద్ర్య రేఖకు దిగువన) తరహా విచారణ నిర్వహించి, వివరాలు, ఆధారాలు సేకరించడం వెనుక ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వం చిత్తశుద్ధితో ఈ ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. వర్కింగ్ జర్నలిస్టులందరికీ న్యాయం చేయాలని కోరారు. ఎన్ని గజాల స్థలం, ఏ ప్రాతిపదికన కేటాయిస్తారో అర్థంకాని పరిస్థితి ఉందన్నారు. జర్నలిస్టుల ఆదాయ, స్థిరచర ఆస్తుల వివరాలు సేకరించడం మరిన్ని అనుమానాలకు తావిస్తోందన్నారు. కాబట్టి ఈ ఇళ్ల పట్టాలకు సంబంధించి స్పష్టత ఇవ్వాల్సిన ఆవసరం ప్రభుత్వ అధికారయంత్రాంగంపై ఉందన్నారు. అలాగే ఇండిపెండెంట్ జర్నలిస్టులు, చిన్న పత్రికల జర్నలిస్టులు, డెస్క్ జర్నలిస్టులు, ఇతర వర్కింగ్ జర్నలిసులందరితో పాటు మండలాలు, నియోజకవర్గ కేంద్రాల్లో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఏకకాలం లో ఇళ్లస్థలాలు, పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. మూడు, నాలగు విడతలు అంటే న్యాయపరమైన అవరోధాలు ఏర్పడే అవకాశం లేకపోలేదని అనుమానం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల ఇళ్ల స్థలాల విషయంలో ప్రభుత్వాలు 20 ఏళ్లుగా హామీ ఇస్తూనే ఉన్నాయన్నారు. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర రావు ఇటీవల ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో ప్రకటనతో జర్నలిస్టులు సంతోషపడ్డారని తెలిపారు. కానీ ఈ ప్రక్రియ కొనసాగుతున్న తీరును చూసి ఆందోళన గురవుతున్నారని చెప్పారు. వీటన్నింటికీ పరిష్కారం చూపించి వర్కింగ్ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల ప్రక్రియను సజావుగా ముగించాలని సిపిఐ (ఎం) డిమాండ్ గా పేర్కొన్నారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు యర్రా శ్రీకాంత్, వై. విక్రమ్ పాల్గొన్నారు.

